# కారు.. ప్రచార జోరు

- ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టో పత్రాల పంపిణీ
- ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి



ఉట్నూర్ : వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

ఉట్నూర్, నవంబర్ 24 : ఉట్నూర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కారు ప్రచారం జోరుగా సాగుతున్నది. శనివారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్, బోయవాడ, ఫకీర్‌గుట్ట, వేణునగర్‌కాలనీలో బీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ చారులత, సుమన్‌బాయి, సర్పంచ్ హరినాయక్, వాసు, సలీం, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో పత్రాలు పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటేసి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉట్నూర్ మండలంలో..



ఉట్నూర్‌రూరల్ : పెర్కాగూడలో ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీరాం జాదవ్

ఉట్నూర్ రూరల్, నవంబర్ 25: మండలంలోని పెర్కాగూడలో, లక్కారం, బీర్సాయిపేట్, హస్నాపూర్, చింతగూడ, కొత్తగూడ(ఇంకర్‌గూడ) గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించడంతో పాటు ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పించారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరాం, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, వైస్‌ఎంపీపీ దావులే బాలాజీ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, సర్పంచ్‌లు హరినాయక్, అంకవ్వ, ఉపేందర్ కళావతి, జాదవ్ సుమన్‌బాయి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, ఎంపీటీసీ శారద, నాయకులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి మండలంలో..



ఇంద్రవెల్లి : జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అమ్జద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు


ఇంద్రవెల్లి, నవంబర్ 25 : మండలంలోని కేస్లాపూర్, దుర్వగూడ, ఇంద్రవెల్లి, హీరాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే ఆధ్వర్యంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన 50మంది తాపిమేస్త్రీలు జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్, మాజీ ఎంపీపీ కనక తుకారాం, వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, మండల కోఆప్షన్ సభ్యుడు మీర్జా జిలానిబేగ్, ఏమాయికుంట సర్పంచ్ జాదవ్ లఖన్‌సింగ్, ఇంద్రవెల్లి ఉపసర్పంచ్ గణేశ్‌టేహేరే, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, మాజీ వైస్ ఎంపీపీ విజయ్, ఎంపీటీసీలు రాజేశ్వర్, భీంరావ్, ధనోరా(బీ) మాజీ సర్పంచ్ జమునానాయక్, నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

ఇచ్చోడ, నవంబర్ 25: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే విజయానికి నాంది అని లచ్చింపూర్(కే) గ్రామ ఉప సర్పంచ్ రాథోడ్ గోవర్ధన్ అన్నారు. శనివారం సిరికొండ మండలం లచ్చింపూర్(కే), తుమ్మలపాడ్, రాంపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సునీల్, నాయకులు విజయ్, రవీందర్ పాల్గొన్నారు.

# మహిళలకు నెలకు రూ.3వేలు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న
- విద్యానగర్, సంజయ్‌నగర్‌లో ప్రచారం



ఎదులాపురం : మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

ఎదులాపురం, నవంబర్ 25: తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేలు అందిస్తామని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్, సంజయ్‌నగర్, తదితర కాలనీల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మలతో మహిళలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సైతం బతుకమ్మను ఎత్తుకొని ర్యాలీలో పాల్గొన్నారు. సంజయ్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్థానికంగా జరిగిన అభివృద్ధి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థికి బ్రహ్మరథం పట్టారు. అనంతరం కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్లలో పట్టణ అభివృద్ధికి కోట్లాది నిధులు వెచ్చించి ప్రజల ఇక్కట్లను దూరం చేశామన్నారు. బీజేపీ ఎంపీగా గెలిచిన సోయం బాపురావు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ప్రస్తుతం మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లక్షలాది సంఖ్యలో ఉద్యోగావకాశాలు కల్పించి యువతకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బడాల సుజాత, ఆవుల వెంకన్న, లక్ష్మణ్, నాయకులు శివకుమార్, సృజన్, మెట్టు ప్రహ్లాద్, చిన్న పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు అడ్డుకునే కాంగ్రెస్‌ను తరిమికొడదాం

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 25 : రైతుబంధును అడుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓట్ల ద్వారా తరిమికొట్టాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని జైజవాన్‌నగర్, మహాలక్ష్మివాడ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ రైతుబంధు నగదు విడుదలపై ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుబంధు కింద వచ్చే ఆర్థిక సహాయాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ నేతలు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని అన్నారు. రైతులకు మూడు గంటల కరెంట్ సరిపోతుందన్న ఆ పార్టీ నేతల వ్యాఖ్యలు రైతు సంక్షేమంపై వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సంద నర్సింగ్, పందిరి భూమన్న, రైతుబంధు సమితి అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, నాయకులు రంగినేని శ్రీనివాస్, గోలి శంకర్ పాల్గొన్నారు.

## జైనథ్ మండలంలో..


జైనథ్, నవంబర్ 25 : ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను గెలిపించాలని శనివారం మండలంలోని జైనథ్, పిప్పర్‌వాడ, లక్ష్మీపూర్, పెండల్‌వాడ, నిరాల, కోరట, సిర్సన్న, దీపాయిగూడ, కమాయి గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం పోతారెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రాములు, ప్రభాకర్, మహేశ్, ఊశన్న, గంగన్న, ఉమేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ కాంగ్రెస్ నేత

జైనథ్, నవంబర్ 25 : మండలంలోని పూసాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుర్రి సంతోష్‌తో పాటు ఆయన అనుచరులు శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న సమక్షంలో చేరగా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై గ్రామ గ్రామాన యువకులు, ఇతర పార్టీల నాయకులు భారీగా పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లూరి పోతారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.



జైనథ్ : ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



ఆదిలాబాద్‌రూరల్ : మహాలక్ష్మివాడలో ...



జైనథ్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్

నార్నూర్, నవంబర్ 25: మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్ వచ్చి హ్యాట్రిక్ కొడుతుందని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని పూసిగూడ, జామడ, తడిహత్నూర్, ముక్తాపూర్, బేతల్‌గూడ, సోనాపూర్, గుంజాల, గంగాపూర్, మాన్కాపూర్, ఖంపూర్, షేక్‌గూడ, గుండాల, ఖైరద్వాట్ గ్రామాల్లో ఆదిలాబాద్ జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్, పార్లమెంటరి అధికార ప్రతినిధి వేణుగోపాలాచారితో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి హ్యాట్రిక్ కొడుతుందన్నారు. ఆదివాసీ ఎమ్మెల్యేను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రూప్‌దేవ్, మాజీ జడ్పీటీసీ రూపావతి జ్ఞానోభ పుష్కర్, నాయకులు మెస్రం దుర్గుపటేల్, యూనిస్ అక్బానీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి